జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శనివారం - 12 - ఏప్రిల్ - 2025

# గోశాలలో గోవుల మృతిపై వదంతులు.. టీటీడీ కీలక ప్రకటన

అమరావతి : టీటీడీ గోశాలలో గోవులు మృతిచెందాయని, బయటకు తెలియకుండా దాచిపెట్టారంటూ జరుగుతున్న ప్రచారాన్ని టీటీడీ అధికారులు ఖండించారు. కొంతమంది సోషల్ మీడియాలో కావాలనే వదంతులు సృష్టిస్తున్నారని టీటీడీ ప్రకటించింది. మృతిచెందిన ఆవుల ఫొటోలు టీటీడీ గోశాలకు చెందినవి కావని స్పష్టం చేసింది. కొందరు కావాలనే వేరే ఎక్కడో చనిపోయిన గోవుల ఫొటోలను టీటీడీ గోశాలకు చెందిన గోవులంటూ ప్రచారం చేస్తున్నారని టీటీడీ తెలిపింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న ప్రచారాన్ని ఈ సందర్భంగా టీడీటీ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి వదంతులను నమ్మొద్దని కోరింది. ఈ మేరకు అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలోని శ్రీవారి గోశాలలో గత 3 నెలల్లో 100కి పైగా గోవులు మృతిచెందాయని, ఈ విషయాన్ని దాచిపెట్టారని ఆరోపించారు. అత్యంత పవిత్రంగా కొనసాగుతున్న టీటీడీ గోశాలలో ప్రస్తుతం పరిస్థితి దారుణంగా తయారయిందని మండిపడ్డారు. తమ హయాంలో దాతల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 550 గోవులను తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ ఆవులు ఇచ్చే 15 వేల లీటర్ల పాలను నిత్యం స్వామివారి అన్నప్రసాదం కోసం వినియోగించామని తెలిపారు. కానీ, ఇప్పుడు ఆ గోవులకు పుట్టిన దూడలు, ఇతర ఆవుల పరిస్థితి దారుణంగా ఉందని వాపోయారు. తిరుమల పవిత్రతను కాపాడతామని, హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని చెప్పిన వాళ్లంతా ఇప్పుడు ఏమయ్యారు? అని భూమన నిలదీశారు.

# ముదురుతున్న వాణిజ్య యుద్ధం... అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

న్యూఢిల్లీ : అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. చైనాపై అమెరికా 145 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చైనా కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తూ అమెరికాపై సుంకాలను పెంచింది. యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి పెంచుతున్నట్టు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. తమ ప్రయోజనాలను అమెరికా అణచివేస్తుంటే... తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. తాము కూడా చివరి వరకు పోరాడతామని తెలిపింది. మరోవైపు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయని విమర్శించారు. ఎవరు ఎన్ని చేసినా తాము భయపడబోమని చెప్పారు. అమెరికాను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ తమతో కలిసి రావాలని అన్నారు. ప్రపంచ దేశాలకు వ్యతిరేకంగా వెళితే అమెరికా ఒంటరిగా మిగులుతుందని చెప్పారు. ఈ వాణిజ్య యుద్ధంలో చివరకు ఎవరూ గెలవరని అన్నారు. అమెరికా విధించిన 145 శాతం సుంకాలు బెదిరింపులతో కూడినవని జిన్ పింగ్ విమర్శించారు. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నిర్వహించాల్సి ఉందని చెప్పారు. అమెరికా ఏకపక్ష బెదిరింపులను కలసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు.

# వారణాసి గ్యాంగ్ రేప్ ఘటన.. ఆరా తీసిన మోడీ

మొదటి పేజి తరువాయి

పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్ ని అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.

వారణాసిలో గ్యాంగ్ రేప్..!

కాగా.. వారణాసిలో వారం రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై గ్యాంగ్ రేప్ జరిగిన అమానవీయ ఘటన వెలుగుచూసింది. మార్చి 29న బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో గ్యాంగ్ రేప్ ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హొటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారు ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. మిగితా వారి కోసం గాలిస్తున్నారు.

# ఏడాదిన్నర పాలనలో పుష్ప.. హైడ్రా.. మూసీ తప్ప హామీల అమలు లేదు: ఎంపీ అర్వింద్

మొదటి పేజి తరువాయి

భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఎంపీ అర్వింద్.. ప్రభుత్వ పరిపాలనా తీరుపై విమర్శలు గుప్పించారు. "ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, విద్యా భరోసా కార్డు, చేయూత, ఆరోగ్యశ్రీ, లక్ష రూపాయలు, తులం బంగారం.. ఇలా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక తూము కట్టలేదు. సీఎం రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోతోంది. మాజీ సీఎం కేసీఆర్ పక్కన ఉన్న దొంగలే రేవంత్ రెడ్డి పక్కనా ఉన్నారు. రేవంత్ రెడ్డిని కేసీఆర్ జైలులో వేస్తే.. రేవంత్ కనీసం ప్రయత్నం కూడా చేయడం లేదు. ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌లో పడుకుంది. ప్రతిపక్ష పదవి ఎందుకు తీసుకున్నారు?కేసీఆర్ వ్యవస్థను విధ్వంసం చేసి దోచుకుతిన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి భయపెట్టిస్తున్నారు.. బుల్డోజర్లు పంపిస్తున్నారు. భాజపా నేతలను తెలంగాణలో కాళ్లు పెట్టనివ్వనని రేవంత్ రెడ్డి అహ్మదాబాద్‌లో అన్నారు. లేటెస్టుగా మల్క కొమురయ్య, అంజిరెడ్డి కాళ్లు పెట్టారు. ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేసి దిల్లీకి పంపడం తప్పితే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబం మీద చర్యలు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డిని మార్చాలని అధిష్ఠానం చూస్తోంది" అని అర్వింద్ పేర్కొన్నారు.

# పార్టీ 25 ఏళ్ల సభకు అనుమతి నిరాకరణ.. హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ వాయిదా

మొదటి పేజి తరువాయి

ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు తమ పిటిషన్‌లో కోరారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఏప్రిల్ 17వ తేదీలోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వ తరపు న్యాయవాది స్పందిస్తూ.. బీఆర్ఎస్ సభ అనుమతిపై పరిశీలిస్తున్నామని, వారం రోజుల్లో అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వ తరపు న్యాయవాది వాదనలపై స్పందించిన ధర్మాసనం.. ఈ నెల 17లోపే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అటు హొంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ పోలీస్ కమిషనర్, కాజీపేట ఏసీపీలను బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హొంశాఖ తరపున ఈ నెల 21వ తేదీ వరకు సమయం కోరారు. అయితే, సభకు ఏర్పాట్లు చేసుకోవలసి ఉన్నందున ఈ నెల 17వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15- 16 నెలల్లో డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే 3డీ మంత్రతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోంది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకున్న తెలంగాణ రైతన్న కడుపు మీద కొట్టారు. ప్రజల దృష్టి మరల్చి, భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. హెచ్‌సీయూలో జరిగిన పర్యావరణ విధ్వంసంపై దేశం మొత్తం నివ్వెర పోయి చూసింది. అక్కడ పర్యావరణ విధ్వంసం, మూగజీవుల ప్రాణాలు మాత్రమే తీయలేదు. హెచ్‌సీయూ పక్కన ఉన్న అటవీ భూములను అడ్డం పెట్టుకుని ఒక అతిపెద్ద ఆర్థిక మోసానికి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. ఇదొక నేరపూరిత కుట్ర. తెలంగాణ ప్రజల పట్ల విశ్వాసఘాతుకం. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగ జీవాలకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ ప్రభుత్వ ఆరాటం వెనుక పదివేల కోట్ల రూపాయల స్కాం ఉంది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు కానీ ఇప్పటిదాకా దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1137 కోట్ల రూపాయలు దారి మళ్లించాడని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ దాడులు జరిగితే ఇప్పటిదాకా అధికార ప్రకటన రాలేదు. ఈ వ్యవహారాన్ని ఈ ఆర్థిక మోసాన్ని కూడా అదే కోవలో కలిపేసి కాంగ్రెస్ బీజేపీ ఒకరినొకరు కాపాడుకుంటారో.. లేదంటే నిజంగానే సమగ్ర విచారణకు ఆదేశించి మేము నిజాయితీగా ఉన్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ దోపిడీని ఉపేక్షించమని చెప్పి కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకోవాలి. దొంగ చేతికి నేను ఇప్పుడే తాళాలు ఎందుకని ఆ బీజేపీ ఎంపీ పేరు చెప్పడం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఈ దేశంలో సామాన్యుడు బ్యాంకు లోన్ తీసుకోవాలంటే 1డాక్యుమెంట్స్‌ని వెరిఫై చేసి 100 కొర్రీలు పెట్టి లోన్ ఇస్తారు. అదే ఒక సంపన్నుడు అధికారపక్షంతో అనుబంధం ఉన్నవాడు లోన్ అడిగితే నిమిషాల్లోనే మంజూరు చేస్తారు. కనీసం భూమి ఉందో లేదో కూడా చెక్ చేయరు ఇక్కడ అదే జరిగింది. ఐసిఐసిఐ లాంటి దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు, భూ యాజమాన్య హక్కును పరిశీలించకుండానే ఆ భూమి ఎవరిదో తెలుసుకోకుండానే పదివేల కోట్లు లోన్ ఇవ్వడం ఆశ్చర్యం. ఈ భూ కుంభకోణం కర్త కర్మ క్రియ సూత్రధారి పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే. ఇన్ని క్లూస్ ఇచ్చాక జర్నలిస్టులు ఇన్వెస్టిగేషన్ చేయాలి అని కేటీఆర్ సూచించారు.

# త్వరలోనే బీసీ రక్షణ చట్టం తెస్తున్నాం..

మొదటి పేజి తరువాయి

అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

గొప్ప వ్యక్తి పూలే.. 'చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు. బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం ఆయన. 198 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే.. అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి. స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారు. బాల్య వివాహాలు, సతీసహగమనాలకు వ్యతిరేకంగా పోరాడారు. రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేశారు. అంబేద్కర్ సైతం ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడిచారంటే పూలే గొప్పతనం అర్థం చేసుకోవచ్చు' అని చంద్రబాబు కొనియాడారు.

బీసీలకు న్యాయం చేసింది ఎన్టీఆర్.. 'పూలే బాటలోనే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాష్ట్రంలో మహిళా విద్యకు పెద్దపీట వేశారు. ఏకంగా మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటగా గుర్తించింది ఎన్టీఆర్. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ. టీడీపీకి వెన్నుముక బీసీలు. వారిని ఆదరించే బాధ్యత టీడీపీది. తనతో సహా ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ఇలా అందరం బీసీల కోసం ఆలోచిస్తున్నాం. వారి కోసం పనిచేస్తున్నాం' అని ముఖ్యమంత్రి వివరించారు.

బీసీల రక్షణ బాధ్యత టీడీపీది.. 'అట్రాసిటీ యాక్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎలా అయితే రక్షణ కల్పిస్తున్నామో.. త్వరలో బీసీల కోసం



ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకువస్తాం. దీనిపై సబ్ కమిటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు మేం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే.. గత ప్రభుత్వ హయాంలో 24 శాతానికి తగ్గించారు. మేం మళ్లీ 34 శాతానికి మళ్లీ రిజర్వేషన్ పెంచుతాం. నామినేటెడ్ పోస్టుల్లో 33 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం' అని చంద్రబాబు ప్రకటించారు.

బీసీలకు ఇంకా చేస్తాం.. 'నాయి బ్రాహ్మిణ్ ఫెడరేషన్, ఎంబీసీ ఫెడరేషన్, బీసీలకు కార్పోరేషన్లు, బీసీ భవన్‌లు, బీసీలకు ప్రత్యేక ప్రణాళిక, బీసీ విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూళ్లు, మత్స్యకార పిల్లల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూళ్లు, విదేశాల్లో చదువుకునేలా రూ.15 లక్షలు ఒక్కో విద్యార్థికి ఆర్థిక సాయం, పోటీపరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కోచింగ్, అలాగే బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసింది టీడీపీ. డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రతి జిల్లా నుంచి 220 మందికి కోచింగ్ అందిస్తాం. ఆదరణ-3ని తీసుకువస్తాం' అని సీఎం వెల్లడించారు.

బీసీల ఆదాయం పెరిగేలా.. 'బీసీల కులవృత్తులు దెబ్బతిన్నాయి. వారి ఆదాయం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకువస్తున్నాం. కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు 2 కిలోవాట్లకు రూ.80,000, 3 కిలోవాట్లకు రూ.98 వేలు ప్రత్యేకంగా సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణులకు రూ.15,000 ఉన్న వేతనాన్ని రూ.25,000 వేలు చేశాం' అని చంద్రబాబు చెప్పారు.

పార్థసారధికి అండగా ఉంటాను.. 'నూజివీడు నియోజవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే వరకు మంత్రి పార్థసారధికి అండగా ఉంటాను. నూజివీడులో జనాభావృద్ధి కూడా తగ్గుతోంది. ప్రతి దంపతులు కనీసం ఇద్దరు చొప్పున పిల్లల్ని కనాలి. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో కోర్టు వివాదాల్లో చిక్కుకుపోయింది. మేము ఆ వివాదాలు త్వరగా పరిష్కారమయ్యేలా చూసి.. ప్రాజెక్టు పూర్తి చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

దుర్వినియోగం చేసుకోవద్దు.. 'సోషల్ మీడియా నేరస్తులకు అడ్డాగా మారింది. సోషల్ మీడియా ద్వారా ఎవరి వ్యక్తిత్వ హననం చేసినా వాళ్లకు అదే చివరి రోజు అవుతుంది. పిల్లలను మంచి పౌరులుగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలి. తప్పు చేసిన వాళ్ల విషయంలో చండశాసనుడిగా ఉంటా. వివేకానంద రెడ్డిది గుండెపోటు అని మొదట జరిగిన ప్రచారాన్ని నమ్మి మోసపోయా. తర్వాత తెలిసింది అది గొడ్డలి పోటు అని. తప్పుడు ప్రచారం చేసినా, తప్పుగా మాట్లాడినా చర్యలు తప్పవు. గత ప్రభుత్వ హయాంలో ఎవరూ స్వేచ్ఛగా తిరగలేదు. మా ప్రభుత్వంలో ఇచ్చిన స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేసుకోకండి' అని ముఖ్యమంత్రి సూచించారు.

# ఈ స్ఫూర్తితో, ప్రతి పౌరుడి శ్రేయస్సు కోసం ముందుకు సాగుతూనే ఉంటాం

మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ మాత్రం సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా పనిచేస్తుందన్నారు. దేశానికి సేవ చేయడంలో తమ మార్గదర్శక మంత్రం ఎల్లప్పుడూ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'(అందరితో కలిసి.. అందరికోసం..) అని అన్నారు. ఈ స్ఫూర్తితో, ప్రతి పౌరుడి శ్రేయస్సు కోసం ముందుకు సాగుతూనే ఉంటామన్నారు. కానీ, ప్రతిపక్షాలు మాత్రం దీనికి విరుద్ధంగా 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' (కుటుంబంతో కలిసి.. కుటుంబం కోసం) అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

కాశీ ఆరోగ్యరాజధానిగా..

కాగా.. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని కానీ, ఇప్పుడు,కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని పేర్కొన్నారు. 2036లో ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వారణాసిలో ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని మోడీ అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోడీ పేర్కొన్నారు. అంతేకాకుండా, 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. మరోవైపు, వారణాసి మోడీ సొంత నియోజకవర్గం. 2014 నుంచి ఇప్పటివరకు మూడుసార్లు అక్కడి నుంచి విజయం సాధించారు.

## ఆడవాళ్ల వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు: సీఎం చంద్రబాబు

అమరావతి : సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టం చేశారు వైసీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని, ఇప్పుడు తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని అన్నారు. వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకున్న నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నాడు అసెంబ్లీలో తనను బూతులు తిట్టారని చంద్రబాబు వెల్లడించారు. అది కౌరవ సభ అని, గౌరవ సభగా మారాకే మళ్లీ సీఎంగా అసెంబ్లీలో అడుగుపెడతానని చెప్పానని గుర్తు చేసుకున్నారు. ఆడపిల్లల వ్యక్తిత్వాల గురించి చెడుగా మాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకువస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. మహాత్మా జ్యోతి రావు పూలే గారి స్ఫూర్తితో ఈచట్టం తెస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వచ్చాకే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగిందిన అన్నారు. బీసీలకు ఉద్యోగాల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. జిల్లాల వారీగా బీసీ భవన్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో బీసీ విద్యార్థుల కోసం సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని, ఈ ఏడాది లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. త్వరలోనే అందరికీ తల్లికి వందనం అందిస్తామని చెప్పారు. ముఖ్యంగా, రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటామని, లాభదాయకమైన వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని తెలిపారు. మే నెల నుంచి రైతులకు విడతల వారీగా రూ.20 వేలు అందజేస్తామని వివరించారు. కోర్టు సమస్యలు పరిష్కరించి త్వరలోనే చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. పీ-4తో సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. సంపద అనేది ఒకరికే పరిమితం కాకూడదని అభిప్రాయపడ్డారు. 10 మంది సంపన్నులు 20 మంది పేదలకు చేయూతనివ్వాలన్నదే తమ అభిమతం అని వివరించారు. ఆగిరిపల్లిలో 206 పేద కుటుంబాలను గుర్తించామని, అర్హులందరికీ స్థలం ఇచ్చి ఇల్లు కట్టాకే మళ్లీ ఓట్లు అడుగుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అనువుగాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిందని విమర్శించారు. జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శం.. సమానత్వం మానవతా విలువలు పూలే సొంతం అన్నారు చంద్రబాబు.. బీసీలు టీడీపీకి వెన్నెముక.. జిల్లాల వారీగా బీసీల అభివృద్ధికి ముందుకు వెళ్తున్నాం.. ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి.. నేను పవన్ కల్యాణ్ అభివృద్ధి పై దృష్టి పెట్టాము.. జీరో పవార్టీ వినూత్న కార్యకమం.. P4 కోసం తెలుగులో పేరు వెతికాం.. కానీ, దొరకలేదు.. సమాజంలో ఎంతో మంది గొప్పవారు అయ్యారు.. ఆగిరిపల్లి లో 206 కుటుంబాలు పేదరికంలో ఉన్నాయి. మార్గదర్శులు వచ్చి ఈ కుటుంబాలను ఆదుకోవాలి.. ఆగిరిపల్లి లో ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించే బాధ్యత జిల్లా కలెక్టర్ యంత్రాంగం తీసుకోవాలన్నారు.. విద్యుత్ మరుగుదొడ్లు.. మంచినీరు.. ఇలా అన్ని అంశాల్లో జిల్లా యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సూచించారు.. ఇక, ఆగిరిపల్లిలో P4లో భాగంగా కొన్ని కుటుంబాల బాధ్యతలను నూజివీడు సీడ్స్ అధినేతకు ప్రభాకర్ కు అప్పగించారు సీఎం చంద్రబాబు..

## ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయి

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు మార్గదర్శిగా, బహుజన చైతన్య దీప్తిగా నిలిచి వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితోనే సామాజిక సాధికారత కోసం తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం తీసుకున్న సమగ్ర కుల గణన, బీసీలకు 42 శాతం కోటా రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ వంటి సామాజిక న్యాయ సాధికారత నిర్ణయాలు తీసుకున్నట్లు సీఎం చెప్పారు.

### స్టాచ్యూ కోసం స్థల పరిశీలన

మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఆయన జయంతి రోజే హైదరాబాద్ నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో ఆయన విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తదితరులతో కలిసి సీఎం స్థలాన్ని పరిశీలించారు. స్టాచ్యూ స్థలం కోసం సర్వే చేసి పూర్తిస్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్‌లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ రూపకల్పన చేయాలని చేయాలని సూచించారు.

### సామాజిక న్యాయానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు - భట్టి

సామాజిక న్యాయం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి, ఆ వర్గాలకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కొనియాడారు. శుక్రవారం యూసఫ్ గూడ సమీపంలోని సీడీఎస్ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. దేశంలోని అనేకమంది వెనుకబడిన వర్గాలు ప్రధానంగా మహిళలకు సామాజిక న్యాయం జరగాలని జ్యోతిరావు పూలే పెద్ద ఎత్తున పోరాటం చేశారని గుర్తు చేశారు. సమాజంలో బడుగు బలహీన వర్గాల కోసం పనిచేయాలన్న ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరు పూలే జయంతి సందర్భంగా మరోసారి ఆ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పూలే గురువుగా భావించి వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీడీఎస్ నిర్వాహకులు మల్లేపల్లి లక్ష్మయ్య, సీనియర్ జర్నలిస్టు రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రభుత్వం వచ్చాక కార్మికుల సంక్షేమంలో రాజీలేదు

మొదటి పేజి తరువాయి

తరలి వచ్చే పవిత్ర క్షేత్రమని అన్నారు. ఇలాంటి ధార్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వాగ్దానాలు చేసి కూడా ఒక్క రూపాయి కూడా ఆలయానికి మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి ప్రకటనలూ లేకుండానే బడ్జెట్ లో నేరుగా వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిందని తెలిపారు.పరిశ్రమల పరిరక్షణపై మంత్రి ఘాటుగా స్పందిస్తూ, పరిశ్రమల ఆధారంగా జీవనం సాగించే కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, రాజీలేని విధంగా ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.విద్యా రంగంపై కూడా ఆయన తీవ్రమైన విమర్శలు చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా విస్మరించిందని, విద్యారంగం మునుపటి గొప్పతనాన్ని కోల్పోయిందని అన్నారు. అయితే శాతవాహన విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన ఘనత మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని గుర్తు చేశారు.బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ, అపనిందలు, తప్పుడు ప్రచారాలు చేయడం వారికి అలవాటైపోయిందని మంత్రి ఆరోపించారు. హైద్రాబాద్ యూనివర్సిటీ భూముల విషయాన్ని ప్రస్తావిస్తూ, నగర మధ్యలో ఏనుగులు తిరుగుతాయా అంటూ తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల్లో భ్రమలు సృష్టించారని పేర్కొన్నారు.తమ ప్రభుత్వ ధ్యేయాలు చాలా స్పష్టంగా ఉన్నాయనీ, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, నేతన్న సంక్షేమం, ధార్మిక క్షేత్రాల అభివృద్ధి వంటి అంశాలపై కేంద్రీకరించి పాలన సాగిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పాలన సాగిస్తున్నామని తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా తమకు లేదా?

అమరావతి : తనపై అక్రమ కేసులు పెట్టి ఏదో సాధించాలను కుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా తమకు లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన కేసులో సీఐడీ విచారణకు జోగి రమేశ్ ఈరోజు హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యానని చెప్పారు. ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో తమ పార్టీ అధ్యక్షుడు జగన్ ను ఉద్దేశించి సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యానించారని... ఆ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ చంద్రబాబు ఇంటి వద్దకు వెళ్లి నిరసన చేపట్టామని... అప్పుడు తనపైనే టీడీపీ శ్రేణులు దాడి చేశాయని, తన కార్లను ధ్వంసం చేశారని తెలిపారు. అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని అన్నారు. సీఐడీ అధికారులు ఎప్పుడు విచారణకు రమ్మన్నా హాజరవుతానని చెప్పారు. ఎన్నాళ్లు రెడ్ బుక్ పట్టుకుని తిరుగుతారని జోగి ప్రశ్నించారు. ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారని అన్నారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరనే విషయం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. మంచి పాలన ఇస్తే ప్రజలు జై కొడతారని అన్నారు. ఇటీవల ఒక సర్వే వచ్చిందని... ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కూటమిలోని 75 మందికి డిపాజిట్లు గల్లంతవుతాయని చెప్పారు. కడుపునిండా అన్నం పెట్టిన జగనన్నను వదిలి... పలావు పెడతానని చెప్పిన చంద్రబాబును నమ్మి ఓటేశామని 70 శాతం మంది ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబు కుర్చీ కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు పోటీ పడుతున్నారని చెప్పారు.

# పంట నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే 33 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీని అమలు చేసినట్లు తెలిపారు. రైతుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, ఈ సంవత్సరం జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాల పంపిణీ ప్రభుత్వమే చేపట్టనుందని వెల్లడించారు. రైతులు అనుమతి లేని కంపెనీల విత్తనాలు, లూజ్ విత్తనాలు తీసుకోకుండా, ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలే వాడాలని సూచించారు. కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చేనేత రంగం గుండె చప్పుడు ఆగకూడదని, నేతన్నల కన్నీరు తుడిచేలా ప్రభుత్వం అన్ని శాఖలకూ టెస్కో ద్వారా కొనుగోళ్లను తప్పనిసరి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల వద్ద నుంచే కొనుగోలు చేస్తామని, ఈ విధంగా నేతన్నల ఆర్థిక స్థితిని మెరుగుపరచే ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక ఉపాధి అవకాశాల విషయానికి వస్తే, జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు తిరిగి తమ సొంత రాష్ట్రమైన తెలంగాణకు రావాలన్న ఉద్దేశంతో ఉద్యోగావకాశాలను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. రానున్న నాలుగేళ్లలో తెలంగాణను దేశంలో ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చుపెట్టే సొమ్ముతో కేంద్ర పథకాలు నడుస్తున్నాయన్నారు. అయినా కేంద్రమంతటా తమ ఫోటోలు పెట్టించుకుంటున్నారని, ప్రజల సొమ్ముతో ప్రజలకే మేలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ పథకాలు ఎవరి వ్యక్తిగత సంపత్తి కాదని, ఇవి ప్రజల హక్కు అన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ఇప్పటికే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఒక్కొక్క రైతు గుండెల్లో భరోసా నింపేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# వ్యక్తిత్వ హననానికి పాల్పడే సైకోలను నడిరోడ్డుపై ఉరితీయాలి : వైఎస్ భారతి




అమరావతి : భారతి రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం... ఈ సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరి తీసినా తప్పులేదు అంటూ నిప్పులు చెరిగారు. తప్పుడు కూతలు కూసిన వెధవలను, రేటింగ్స్ కోసం ప్రోత్సహించే యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు ఉండాల్సిందేనని షర్మిల స్పష్టం చేశారు. "కూటమి ప్రభుత్వాన్ని సాటి మహిళగా డిమాండ్ చేస్తున్నాను. సమాజం ఇలాంటి మకిలి చేష్టలను హర్షించదు. ఏ పార్టీకి చెందిన వాళ్లయినా, వాళ్లు ఎంతటి వాళ్లయినా శిక్ష పడాల్సిందే. వ్యక్తిత్వ హననానికి పాల్పడే నీచపు వ్యవస్థ ఒక్క మన రాష్ట్రంలోనే ఉంది. ఈ విష సంస్కృతికి బీజం వేసింది వైసీపీ, టీడీపీలే. సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టే సైతాన్ సైన్యానికి రెండు పార్టీలే ఆదర్శం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఉచ్చం, నీచం, మానం, మర్యాద లేకుండా ప్రవర్తించారు. రక్త సంబంధాన్ని మరిచారు... రాజకీయ కక్షతో కుటుంబాలను రోడ్డు మీదికి లాగారు... మనిషి పుట్టుకను అనుమానించి రాక్షసానందం పొందారు... అన్యం పున్యం ఎరుగని పసిపిల్లలను సైతం లాగారు... అక్రమ సంబంధాలు అంటగట్టారు. మీరు పెంచి పోషించిన కాలకేయులే ఇప్పుడు వ్యవస్థను భ్రష్టుపట్టించారు. ఈ దారుణ సంస్కృతిని వెలివేయడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలి" అని షర్మిల పేర్కొన్నారు.

## నార్పల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ





నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని శింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ గురువారం సందర్శించారు. పార్టీ కార్యాలయంలోకి విచ్చేసిన ఎమ్మెల్యే కి మండల టిడిపి పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ఘన స్వాగతం పలికారు. నార్పలలో ఉన్న పలు అభివృద్ధి పనుల గురించి, పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ఆకుల విజయ్ కుమార్ బాబు తీసుకెళ్లారు. తమకి సాదర స్వాగతం పలికిన మండల తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పిమ్మట మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మండల తెలుగుదేశం నాయకులను అడిగి తెలుసుకున్నారు. నార్పల మండలంలోని సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కార దిశగా ముందుకు తీసుకువెళ్లాలని మండల తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేసారు. అనంతరం ఆకుల విజయ్ కుమార్ బాబు ఆహ్వానం మేరకు తమ నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి బాబు దంపతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీల విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు రావు పూలె119వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోసమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అన్నారు. మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు. సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిబిసిడిఓకే. ఉపేందర్, డిఎస్సిడబ్ల్యూఓ మల్లేశం, సిపిఓ వెంకటేశ్వర్లు, డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఏబిసిడిఓ, భీమరాజు, వసతి గృహాల సంక్షేమ అధికారులు, కలెక్టరేట్, బి.సి అభివృద్ధి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన మోడెం వంశీని అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యేతెల్లం వెంకట్రావు.

### జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.




ఎటపాక ( జనం రిపోర్టర్ ) : మే 5 నుంచి 12 వరకు ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగే ఏషియన్ జూనియర్ ఎక్విప్డ్ పోటీలకు 66 కేజీల విభాగంలో ఎంపికైన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు వారి నివాసంలో అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మాల్టా దేశంలో మరియు సౌత్ ఆఫ్రికా దేశంలో గతంలో జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు సాధించిన విధంగానే ఈసారి కూడా బంగారు పతకం సాధించి మన భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అంతేకాకుండా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను కూడా ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మోడెం వంశి పాల్గొనడం జరిగింది.

## మహాత్మా పూలే కు నివాళులర్పించిన బిజెపి నాయకులు.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గుంటూరు జిల్లా పాత పొన్నూరు లోని పూలే విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పాటుపడిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు ఆయన చూపిన బాటను నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన జీవిత విశేషాలను కార్యక్రమంలో వివరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మోర్చా ఆరే వెంకట్రావు, టిడిపి నాయకులు కొండవీటి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, పూలా సుబ్రహ్మణ్యం, గుంజేపల్లి సాంబశివరావు, సిహెచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీలు విజేతలకు పథకాలు అందజేత



రాజవొమ్మంగి, ఏప్రిల్ 11 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధిని విద్యార్థులు ఇటీవల విజయవాడ డ్రీమ్ ఆర్ట్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో నాలుగు బంగారు పతకాలు,నాలుగు వెండి పతకాలు సాధించగా 24 మంది విద్యార్థులు మెరిట్ ప్రశంసా పత్రాలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు డి వి గోపాలకృష్ణ,పి ఎం సి చైర్మన్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్డులు చిత్రలేఖన పోటీల్లో జాతీయ స్థాయిలో బంగారు,వెండి పతకాలు పొందడానికి డ్రాయింగ్ మాస్టర్ మిరియాల కొండబాబు విద్యార్డులకు చిత్రలేఖనంలో మంచి శిక్షణ ఇస్తున్నారని తెలియజేశారు పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖనంలో జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో పేరు పొందిందని అన్నారు దీనికి కృషి చేసిన చిత్రలేఖన ఉపాధ్యాయులకు,విద్యార్డులకు అభినందనలు తెలియజేశారు. మండల టిడిపి అధ్యక్షులుగొల్లపూడి పెద్దిరాజు,సర్పంచ్ జి రమణి విద్యార్డులకు చిత్రలేఖన ఉపాధ్యాయునికి అభినందనలు తెలియజేశారు. అనంతరం హెచ్ ఎం ,పి ఎం సి చైర్మన్,సభ్యులు డ్రాయింగ్ ఉపాధ్యాయులు మిరియాల కొండబాబు ను దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. బంగారు పతకాలను ఎస్ కె. ఇస్సాక్ అహ్మద్ 6వ తరగతి, ఎం హిమాశ్రీ 8వ తరగతి, ఎస్ శ్రీమణి కాంతా 8వ తరగతి, టి.హారిక 9వ తరగతి,వెండి పతకాలను బి జీవన్ దుర్గేంధ్ర 5వ తరగతి, డి శృతి 4వ తరగతి,యు వల్లిక సాయి శరణ్య 5వ తరగతి, డి అమృత 3వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల హెచ్ ఎం పాఠశాల చైర్మన్,పి ఎం సి సభ్యులు షేక్ ఎం మహబూబ్ అలీ,పాపాని బద్రి చేతుల మీదుగా పతకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పి ఎం సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నార్పల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని శింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ గురువారం సందర్శించారు. పార్టీ కార్యాలయంలోకి విచ్చేసిన ఎమ్మెల్యే కి మండల టిడిపి పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ఘన స్వాగతం పలికారు. నార్పలలో ఉన్న పలు అభివృద్ధి పనుల గురించి, పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ఆకుల విజయ్ కుమార్ బాబు తీసుకెళ్లారు. తమకి సాదర స్వాగతం పలికిన మండల తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పిమ్మట మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మండల తెలుగుదేశం నాయకులను



అడిగి తెలుసుకున్నారు. నార్పల మండలంలోని సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కార దిశగా ముందుకు తీసుకువెళ్లాలని మండల తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేసారు. అనంతరం ఆకుల విజయ్ కుమార్ బాబు ఆహ్వానం మేరకు తమ నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి బాబు దంపతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా




పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన జ్యోతిబా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు పూలే జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలు మాలలు ఘన నివాళులు అర్పించిన్నారు. అనంతరం స్వీట్లుపంపిణీ కార్యక్రమం నిర్వహించిన్నారులి . ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో తెదేపా సభ్యత్వం కార్డులు పంపిణీ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 11 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక రవీంద్ర నగర్లో శుక్రవారం తెదేపా పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో రవీంద్ర నగర్కు చెందిన పలువురికి ఆయన చేతులు మీదుగా సభ్యత్వం కార్డులు అందజేసారు ఈ కార్యక్రమంలో మరిచర్ల శ్రీనివాస్,గొల్లపూడి సతీష్,జెట్టి మధు శేఖర్,చెక్కా లోవరాజు,కర్రి ముత్యాలు,తాడపు కొవ్వూరు,సత్తిబాబు,అప్పారావు,తదితరులు పాల్గొన్నారు

## పన్నులు ఏక మొత్తంలో చెల్లిస్తే 50% రాయితీ ప్రత్యేక అధికారి శంకర్



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసిన 2024-25 ఆర్థిక సంవత్సరం వడ్డీ మాఫీ పై 50% రాయితీ ప్రకటించిందని పొన్నూరు మున్సిపల్ ప్రత్యేక అధికారి మీ శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సచివాలయ సిబ్బంది సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 30-04-2025 వరకు పొడిగిస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరం లో పన్ను చెల్లింపుదారులకు 5% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రాపర్టీ టాక్స్ వసూలలో పొన్నూరు పురపాలక సంఘం కనబరచిన ప్రతిభను ప్రశంసించారు. వడ్డీ మాఫీ పై 50 % పొడిగింపును మరియు 5% రాయితీ ని ప్రజలు వినియోగించుకొనుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా మున్సిపల్ యంత్రాంగానికి తగు సూచనలు జారిచేసియున్నారు. మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు, ఆర్వో వెంకటేశ్వర్లు ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో మహాత్మా పూలే జయంతి.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి మురళీకృష్ణ ఆదేశాల మేరకు పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శుక్రవారం పొన్నూరు మండలం బీసీ నాయకులు చింతలపూడి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవాల ఘనంగా నిర్వహించారు. పూలే చేసిన సేవలను కార్యక్రమంలో కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎందేటి వెంకటసుబ్బయ్య , పొన్నూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆలూరు శేషు , ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవరకొండ గోపి , 29వ వార్డు ఇంచార్జ్ గేరా సంజీవ్ , మహిళా నాయకురాలు సుశోభిత , వేముల మూర్తి రాజు , ఒకటో వార్డు సాయి ( వాసు), కిరణ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యావపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చౌక ధరల దుకాణంలో రేషన్కార్డులలబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాణ్యమైనసన్న బియ్యాన్ని ప్రతి పేదవారికి చౌక ధరల దుకాణంలో అందించాలన్నారు నవాబ్ పేట్ మండలం యావపూర్ లో గ్రామం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, అశోక్, లక్ష్మణ్,మల్లయ్య సంజీవులు, ఉషయ్య,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన మరియు కొత్త రేషన్ కార్డు ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎగ్బాల్, మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు రామచంద్రయ్య,త్యాగరాజు, పుల్లయ్య, డీలర్ బాలయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ 2,70,000 రూపాయిలు చెక్కును అందజేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు



బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని జంతులూరు గ్రామానికి చెందిన ఎట్టి నాగరాజు విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకున్న నాగరాజుకు సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి 2,70,000 రూపాయల చెక్కుని శుక్రవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు పార్టీ కార్యాలయంలో ఎట్టి నాగరాజుకు తెలుగుయువత నాయకుడు వెంకట్ మరియు తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో చెక్కును అందజేసారు. చెక్కు అందుకున్న నాగరాజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, తెలుగుదేశం పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే .ఆరేటి






పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : సమాజంలో కుల వివక్షత అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల కు హక్కులు మహిళలకు విద్య అవకాశము కల్పించిన సామాజిక అసమానతలు తొలగించిన క్రాంతి రేఖ జ్యోతిరావు పూలే అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి రామారావు అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి నందకుమార్ అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ బ్రాహ్మణులు, అగ్రవర్ణాలు తప్ప దళిత ,బడుగు, బలహీన వర్గాలు చదువుకోవలసిన అవసరం లేదని అవమానపరిచిన రోజులలో జ్యోతిరావు పూలే మిగతా వారందరికీ చదువు అవసరమని చదువు చెప్పినటువంటి గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళలను గౌరవించవలసిన అవసరం ఉందని గుర్తించి తన భార్యకు విద్య నేర్పి ఒక ఉపాధ్యాయురాలుగా తయారు చేసి తన భార్య చేత పాఠశాల పెట్టించి మహిళలకు విద్య బోధించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు .ప్రముఖ గేయ రచయిత ప్రజానాట్యమండలి నాయకులు దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన 13 సంవత్సరాల వయసులో సావిత్రిబాయి పూలే కు 9 సంవత్సరాల వయసులో బాల్య వివాహం జరిగిందని అప్పటినుండి తన భార్యకు ఒక భర్తలా కాకుండా ఒక గురువుల విద్య నేర్పి ఉపాధ్యాయురాలుగా తయారుచేసి మహిళలకు విద్యను బోధించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నాడు. జ్యోతిరావు పూలే ఒక మంచి సంఘసంస్కర్తని సమాజ సేవ చేస్తూ విధవరాలు ఆడవారిని అందరినీ సమీకరించి వారి విద్యా ఆరోగ్య సాంఘిక దురాచారులకు వ్యతిరేకంగా సమాజంలో మసులుకోవాలని బోధించిన వ్యక్తిని అన్నారు. జ్యోతిరావు పూలే వైధవ్యం పొందిన బ్రాహ్మణ స్త్రీ కుమారుడ్ని దత్తత తీసుకొని పెంచి పెద్ద చేశారని అన్నారు. ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ 1890లో ఆయన చనిపోవడం జరిగిందని అన్నారు.సాహు మహారాజ్ ను బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అవసరమని చెప్పి ఒప్పించిఅమలు చేయించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. కార్యక్రమంలో జ్యోతిరావు పూలే ఆయన చేసిన సంఘ సేవ గురించి ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో జోలాద్రి శివ నాగేశ్వరరావు, ఎం చిన్నయ్య, టి చిన్ని, ఆర్ సాయి, బి పద్మారావు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి సందర్భంగా
# పితామహుడు స్త్రీ జనోరద్ధానకుడు..

పెదకాకాని దుగ్గిరాల ( జనం రిపోర్టర్ ) : భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సత్య సోధకుడు, సంస్కరణోద్యమ పితామహుడు స్త్రీజనోద్ధారకుడు....మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు.ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనా%జ%కాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. జోతిరావుకి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జోతిరావుకు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక "ముస్లిం టీచర్" ఇంటి ప్రక్కనే ఉండే ఒక "క్రైస్తవ పెద్దమనిషి" జోతిరావు తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో పూలే పరిచయం జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే. జోతిరావ్‌కు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజి, జార్జ్ వాషింగ్టన్‌ల జీవితచరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది.అమెరికా స్వాతంత్ర్యపోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలెట్కన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసింది. గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలెట్కనవి మహాత్మ పూలే ముఖ్య రచనలు. 13 ఏళ్ళ ప్రాయంలో జోతిరావుకి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది. విద్యాభ్యాసం పూర్తయినతర్వాత ఆయన తన కుటుంబ వ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు.1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపెట్క పోరాడాలని నిశ్చయించుకున్నాడు. కుల విధానంలో ఆయన బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వక పోవడానికి ఆయన అభ్యంతరం తెలిపాడు.బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు.సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధించవలసిరావడంతో ఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావు పూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులెట్కన గోవింద్, వల్వేకర్‌ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851-52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించేవాడు.ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చెట్కతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి పూలే దత్తత తీసుకున్నాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటిసంస్కరణోద్యమం. శూద్రులను బ్రాహ్మణ చెర నుండి కాపాడటమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశం. ఈ సంస్థ సభ్యులు పురోహితుల అవసరం లేకుండానే దేవుణ్ణి పూజించేవారు.కుల, మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించేవారు. వేదాలను పవిత్రంగా భావించడాన్ని పూలే వ్యతిరేకించాడు. విగ్రహారాధనను ఖండించాడు. 1891లో ప్రచురించిన సార్వజనిక్ ధర్మపుస్తక్ మత, సాంఘిక విషయాలపై పూలే అభిప్రాయాలను తెలియచేస్తుంది. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించాడు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు. 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు. ఈ తరహాలో ఒక భారతీయ హిందువు ఒక సంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. 1869లో "పౌరోహిత్యం యొక్క బండారం" పుస్తక రచన చేశాడు. 1877లో సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రెట్కతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. 1873లో 'గులాంగిరి' (బానిసత్వం) పుస్తకం ప్రచురించాడు.దీనిలో బ్రాహ్మణీయ అమానుష సూత్రాలను, శూద్రులు- అతి శూద్రులపై బ్రాహ్మణుల క్రూర వెట్కఖరిని పూలే తులనాత్మకంగా పరిశీలించాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1883లో కల్టివేటర్స్ విప్‌కార్డ్ (సేద్యగాడి చెర్నకోల) పుస్తక రచన పూర్తిచేశాడు. ఏప్రిల్‌లో బొంబాయిలో జరిగిన ఒక సమావేశంలో పుస్తకాన్ని వినిపించాడు. 1885లో సత్యసారాంశం ప్రచురించాడు. ఇదే సమయంలో ప్రచురితమైన తన 'హెచ్చరిక' (వార్నింగ్) బుక్‌లెట్‌లో ప్రార్థనా సమాజం, బ్రహ్మసమాజం తదితర బ్రాహ్మణీయ సంస్థలమీద తీవ్ర విమర్శలు చేశాడు. 1891లో పూలే రచించిన 'సార్వజనిక్ సత్యధర్మ పుస్తకం' ఆయన మరణాంతరం ప్రచురితమైంది. ఇందులో చాతుర్వర్ణ వ్యవస్థను దుయ్యబట్టాడు. మద్యపానాన్ని వ్యతిరేకించి, 1888లో మున్సిపాలిటీ అధ్యక్షునికి మద్యం షాపులను మూసి వేయవలసిందిగా ఉత్తరం వ్రాశాడు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల సార్వజనిక్ సత్యధర్మ పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు.ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును పూలే కాంక్షించాడు. సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రెట్కతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించాడు. శెత్కర్యాచ అస్పోడ్ (కల్టివేటర్స్ విప్‌కార్డ్) పుస్తకం సామాజిక ప్రాముఖ్యం గలది. "భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు పూలే". దుర్మార్గమైన కులవ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన కోరుకున్నాడు. ఆయన ఆలోచనలకి, విశ్లేషణకి 'గులాంగిరి' అద్దం పడుతుంది. మనుషుల చుట్టూ బ్రాహ్మణులు చుట్టిన దాస్యపు సంకెళ్ళ నుండి వాళ్ళు విముక్తికావడం, తోటి శూద్రుల నిజ పరిస్థితిని బహిర్గతం చేయడం, ఇవి ఏకాస్త విద్యనెట్కనా నేర్చిన శూద్రసహోదరుల కర్తవ్యాలు. ప్రతిగ్రామంలోనూ శూద్రులకు పాఠశాలలు కావాలి. కానీ వాటిలో బ్రాహ్మణ ఉపాధ్యాయులు మాత్రం వద్దన్నాడు."భారతదేశంలోని శూద్రాతి శూద్రులు (దళిత బహుజన, ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీలు) బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారనీ, వీరు అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా ఉన్నారని చెప్పిన మొట్టమొదటి వ్యక్తి పూలే" అందుకే బ్రాహ్మణీయ కుల వ్యవస్థలోని బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమొక్కటే మన ముందున్న ప్రథమ కర్తవ్యంగా పూలే ప్రకటించారు.బడుగులు బానిసలుగా ఉండడానికి బ్రాహ్మణీయ దోపిడీ, అణచివేత, వివక్షలను అర్థం చేసుకోకపోవడం, అందుకు చదువు లేకపోవడమే మూలమని పూలే గ్రహించాడు. 1834-38 కాలంలో పూలే మరాఠీ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం ప్రారంభించారు. శూద్రులు, అగ్రవర్ణాలకు సేవలు చేయాలేగానీ విద్య నేర్చుకోకూడదని బ్రాహ్మణులు ఆయన తండ్రి గోవిందరావును బెదిరించి పూలే చదువు (బడి) మానిపించారు. బ్రాహ్మణుల కుటిలోపాయాల్ని గ్రహించిన పూలే తన తండ్రి స్నేహితులైన ముస్లిం, క్రిస్టియన్ మతస్థులైన వారి ద్వారా లహుజీబువామాంగ్ వద్ద క్రిస్టియన్ మిషనరీ (ఇంగ్లీష్) పాఠశాలలో మళ్లీ విద్యాభ్యాసం ప్రారంభించి బ్రాహ్మణ విద్యార్థుల కన్నా ప్రతిభావంతుడయ్యాడు.తరగతి గదిలో స్నేహం ఏర్పడ్డ ఓ బ్రాహ్మణ విద్యార్థి పూలేను తన వివాహానికి ఆహ్వానిస్తాడు. ఆ వివాహానికి హాజరైన పూలేను బ్రాహ్మణులు, తోటమాలి కులస్తుడని తెలుసుకొని బ్రాహ్మణులతో పెళ్ళిలో సమానంగా నడవడమా? అంటూ, శూద్రుడంటూ పూలే ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారు. అలా అవమానించిన బ్రాహ్మణుల దోపిడీ, అణిచివేతల్ని బహిర్గతపర్చాలని కంకణం కట్టుకొని 1848లో పుణేలో మొట్టమొదటగా దళిత (అస్పృశ్యులకు) బాలికలకు పాఠశాల నెలకొల్పారు. ఆ తదనంతరం 1851లో మరో రెండు పాఠశాలల్ని నెలకొల్పారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు. ఇలా బ్రాహ్మణ వ్యతిరేకతతో శూద్ర వర్గంలోని అతిశూద్రులకు విద్యావ్యాప్తి చేయడంతో బెంబేలెత్తిన బ్రాహ్మణులు 1849లో పూలేను ఆయన తండ్రి చేత కుటుంబం నుంచి బహిష్కరింపజేశారు. అయినా పూలే కలత చెందక మొక్కవోని ధైర్యంతో, పట్టుదలతో మరింత ముందుకు పోయాడు. జీవిత భాగస్వామి సావిత్రీభాయి సహకారంతో బ్రాహ్మణ వ్యతిరేక సాంస్కృతిక పోరాటాల్ని నిర్మించారు పూలే.



## పూలే కేవలం శూద్ర వర్ణాల్లో అణిచివేతకు

గురౌతున్న కులాల ప్రజల పక్షాన పోరాడటమే కాకుండా, అగ్రవర్ణ వితంతువుల పునర్వివాహానికి గొప్ప కృషి చేశారు. 1873లో 'గులాంగిరి', 'సేద్యగాని చర్మకోల' అనే గ్రంథాల్ని రచించారు. 'దీనబంధు' అనే పత్రికను స్థాపించి పురోహితులు చేసే దోపిడీలపై ప్రచారం చేశారు. భావజాల ప్రచారాన్ని కార్యాచరణగా మార్చడానికి 1870లో 'సార్వజనిక్ సభ', 1873 సెప్టెంబరు 24న 'సత్యశోధక సమాజం సంస్థ'ను స్థాపించారు. దీనికన్నా ముందు బ్రిటిష్ వలస వాదులకు '1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. భారతదేశంలో కులం కోణంలో చూస్తే అస్పృశ్యులు వేల సంవత్సరాలుగా విద్యకు, విజ్ఞానానికి దూరం చేయబడుతున్నారు కనుక అనుకూలమైనది. 1873-75 సంవత్సరాలలో బ్రాహ్మణ పురోహితులు లేకుండా జూన్నార్ పరిసర ప్రాంతాల్లో సుమారు 40 గ్రామాల్లో పెళ్ళిళ్లు నిర్వహించి, ప్రత్యామ్నాయ వివాహ సంస్కృతికి బీజం వేసారు.బ్రాహ్మణీయ కుల వ్యవస్థ వ్యతిరేక కార్యక్రమాలే కాకుండా బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగానూ, శూద్ర వర్గంలోని రైతాంగంపై బ్రాహ్మణ-వైశ్య (బాట్‌జీ-షేట్‌జీ) ల వడ్డీ దోపిడీ, శ్రమ దోపిడీల రూపాల్ని, వారి బండారాన్ని బయటపెట్టారు. అంతేకాదు, తను ఏర్పాటు చేసిన సత్యశోధక సమాజ్ సంస్థ సారథ్యంలో తన సహచరుడు ఎన్.ఎమ్.లోఖండేతో బొంబాయి నూలు మిల్లులలోని శూద్రాతిశూద్ర కార్మికుల హక్కుల కోసం, 12 గంటల పనిదినం, ఆదివారం సెలవుకై ట్రేడ్ యూనియన్‌ను నెలకొల్పి పోరాటాలు చేశారు. పూలేకి కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి.దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి వాళ్ళు అని చెప్పాడు. మహాత్మాపూలే ఆధునిక భారతదేశ సమాజంలో అందరికంటే గొప్ప శూద్రుడు. హిందూ సమాజంలో అగ్రకులాలవారి బానిసలుగా బతుకుతున్న కిందికులాల వారిలో తమ బానిసత్వంపట్ల ఆయన చెట్కతన్యం రగిలించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారతదేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆ మహనీయునికి సమర్పించాలని నిర్ణయించుకొన్న గౌరవ కానుక మహాత్మ పూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి'. సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ పూలే 1890 నవంబరు 28న కన్నుమూశాడు.

## విద్యతోనే మహిళలు అభివృద్ధి మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి

బ్రిటిష్ పరిపాలనలో మహిళల కొరకు పూలే పాఠశాలను ప్రారంభించారు విద్యతోనే మహిళలు అభివృద్ధి సాధిస్తారని గుర్తించిన గొప్ప మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు.



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక బాపట్లలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగింది. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా అధికారులు పలువురు పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే త్యాగాలు మరువలేనివని పార్లమెంట్ సభ్యులు చెప్పారు. మహిళలకు విద్య అవసరం లేదని చిన్నచూపు చూసే బ్రిటిష్ పరిపాలనలో మహిళల కొరకు పూలే పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే కి చదువు చెప్పి ఆమె ద్వారా తన ఇంటి నుంచి ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. మహారాష్ట్రలోని తన ఇంట్లో ప్రారంభమైన ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాపించిందని తెలిపారు. అక్షరాస్యతతోనే మహిళల అభ్యున్నతి సాధించగలరని గుర్తించి అనేక పాఠశాలలను ప్రారంభించారన్నారు. ఆనాటి ఉద్యమం సత్ఫలితాలనివ్వగా, నేడు అన్ని రంగాలలో మహిళలు పోటీ పడడం సంతోషదాయకమన్నారు. ఏప్రిల్ నెలలోనే మహనీయుల పుట్టినరోజులను ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు.మహిళల సాధికారత కొరకు 150 సంవత్సరాల క్రితమే మహాత్మా జ్యోతిరావు పూలే భారత్ లో ఉద్యమాలు ప్రారంభించిన తొలి యోధుడని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. బీసీల ఆరాధ్య దైవంగా మహాత్మా పూలే జ్యోతిరావుపూలే చరిత్రలో నిలిచిపోయారని ప్రశంసించారు. భర్త చనిపోగానే చితిలోనే మహిళలను కాల్చివేయడం వంటి సాంఘిక దురాచారాలను నిషేధించిన గొప్ప నాయకుడని అభినందించారు. బాల్య వివాహాలు, అంటరానితనం, మహిళలకు విద్య, రిజర్వేషన్లపై పోరాటాలు చేసిన గొప్ప యోధుడన్నారు. మహిళలకు విద్య అందించడానికి తమ సంపాదన మొత్తాన్ని సమాజం కొరకు ఖర్చు చేసిన గొప్ప మహనీయులని వివరించారు.మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి స్ఫూర్తిదాయకుడని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, స్త్రీకి సమానత్వం రావాలని పోరాడిన గొప్ప సామాజిక నాయకులుగా పూలే నిలిచారన్నారు. మహాత్ముల పుణ్యఫలమే వెనకబడిన సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటి చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, ఆర్డీవో పి గ్లోరియా, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారని రాజా దెబోరా, బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు మోహన్ గౌడ్, చారువాక, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో పౌష్టికాహార పక్షోత్సవాలు.





పొన్నూరు ఏప్రిల్ 11. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పాత పొన్నూరు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పొన్నూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు జరిగాయి. ఈ పక్షోత్సవాల కార్యక్రమంలో పొన్నూరు ఐసిడిఎస్ అధికారిణి ఎస్.వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు , బాలింతలు, రెండు సంవత్సరాల లోపు చిన్నారులు బలవర్ధకమైన పౌష్టికాహారం ప్రతిరోజు క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యం వంతగా ఉండాలని సూచించారు. పిల్లలకు జింక్ ఫుడ్ అందించరాదని ఆరోగ్య సూత్రాలు, పిల్లల అలవాట్లు పై అవగాహన కల్పించారు. పాలు ,గుడ్డు, ఆకుకూరలు తో పాటు చిరుధాన్యాలు తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి పెరగటంతో పాటు రక్తహీనత తగ్గుతుందని సూచించారు. పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో శ్రీరామ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయురాలు బాల కుమారి, అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో జ్యోతిబా పూలె జయంతి వేడుకలు





కుక్కునూరు ( జనం రిపోర్టర్ ) : కుక్కునూరులోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కే వి ఎన్ దొర ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలె జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి,ఈ సందర్భంగా కే వి ఎన్ దొర మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఆదర్శాలు పాటిస్తూ, ఆయన ఆశయాలు సాధించే దిశగా కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర తదితర పథకాలు అమలు చేస్తోందన్నారు, రాజకీయంగానూ బీసీ ల అభ్యున్నతికి పాటుపడుతోందని,గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు బీసీ కుటుంబానికి చెందినవారని గుర్తు చేశారు,అలాగే కేంద్రంలో 27 మంది ఓబీసీ మంత్రులుండగా మన రాష్ట్రంలో 8 మంది ఉన్నారన్నారు,రాష్ట్రంలోని గత వైకాపా ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని, బీసీ డిక్లరేషన్ పేరుతో ఏలూరులో సభ పెట్టి రూ.75వేల కోట్లు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక పైసా విదల్చలేదని దుయ్య బట్టారు, రాయితీ రుణాలు ఎగ్గొట్టిందని, అంతేకాదు బీసీలపై దాడులు, హత్యలకు పాల్పడిందని. ప్రభుత్వంలోని బీసీ మంత్రులను పెర్ఫార్మెన్స్ సాకుతో తొలగించిందన్నారు,రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబా నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్? కల్యాణ్? గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలు, ఆర్థికంగా బలహీనవర్గాలు, కాపుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని,రాయితీలు, రుణాలు పునరుద్ధరించిందన్నారు, జ్యోతిబా పూలె సమాజం లోని అసమానతలనురూపు మాపడానికి ఎంతో కృషి చేశారని , ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి యొక్క విధ్యాభివృద్ధి కోసం కృషి సల్పిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కుక్కునూరు బీజేపీ నాయకులు వాడపల్లి, లక్ష్మణా చార్యులు, బిట్టూ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుకు నిరసనగా పొన్నూరులో భారీ ర్యాలీ ప్రదర్శన..



పొన్నూరు ఏప్రిల్ 11. జనం రిపోర్టర్:కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల వక్ఫ్ బిల్లుకు నిరసనగా శుక్రవారం పొన్నూరు నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ వర్గాలు పొన్నూరు అంబేద్కర్ సెంటర్ నుండి భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.ముస్లింల వక్ఫ్ బోర్డు బిల్లు ను వెనక్కి తీసుకోవాలని ర్యాలీలో పెద్ద పెట్టున నినాదాలు చేశారు.అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ బొమ్మ జిబిసి రోడ్డు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పొన్నూరు ముస్లిం నాయకులతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

## కొప్పుల వెంకటేశ్వరరావు తల్లి తల్లమ్మ పెద్దకర్మకు విచ్చేసిన ఎంఎల్సి అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి.



ఎటపాక ఏప్రిల్ 11 జనం రిపోర్టర్:రంపచోడవరం నియోజకవర్గం, ఎటపాక మండలం, గౌరీదేవిపేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వెంకటేశ్వరరావు తల్లిఇటీవల మరణించారు. ఈరోజు పెద్దరోజు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ అనంతబాబు ,మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎన్.ధనలక్ష్మి,ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట రామారావు , రాష్ట్ర నాయకులు బుజ్జి ,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి , ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి ,ఎంపీటీసీ అంజలి , శీలం నాగేశ్వరావు , మా రా సు సత్యనారాయణ , మహారాజునాగేశ్వరావు , అప్పల్ రెడ్డి , చిరంజీవి , బాలకృష్ణ , తెల్లం నవీన్ , శశి కుమార్ , పులిసి వీరయ్య ,కోటేశ్వరావు , కోడూరు నవీన్ , ఆకులు దయాకర్ గ, ధారా రవి , జంగాలసాయిబాబు , కిలూరు వెంకన్న , మణి , నేను నాయక్ , కడియం శేషగిరి గ, పాపారావు , దుద్దుపూడి వెంకటేశ్వరరావు గారు, గంట రవి గారు సురేంద్ర గారు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

### అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే .



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి బాపట్ల పురపాలక సంఘ కార్యాలయనందు ఘనంగా మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి గారు నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని,స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అలాగుననే సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని,మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.కృష్ణా రెడ్డి మేనేజర్.శ్రీ పి. లక్ష్మయ్య, పురపాలక సంఘ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## 'పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నిరసన కార్యక్రమం.



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ ధరలు తగ్గించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, గుండాల కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఐ.వి. పాల్గొని ప్రసంగించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం జరిగింది. బిజెపి ప్రభుత్వం ప్రజలపై అనేక రకాల భారాలు మోపుతూ నిత్యవసర వస్తువులు ధరలను నిరంతరం పెంచుతూ ఇది చాలా దన్నట్లు ఇప్పుడు గ్యాస్ ధర కూడా పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిందని ఐ.వి. విమర్శించారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపే భారాలను వ్యతిరేకిస్తూ మనం పోరాడాల్సిన అవసరం ఉందని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఐ.పద్మ, స్థానిక శాఖ సభ్యులు జగదీష్, స్థానిక ప్రజలు బంటు నరేష్, చిట్టెమ్మ, వెంకటమ్మ, శ్రీదేవి, రమణ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారి సహస్ర పుట్టినరోజు సందర్భంగా మానవత్వానికి మారు నామం



( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్కు చెందిన శ్రీ చిదురాల సరీష్ కుమార్ గారు మరియు శ్రీమతి హర్షశ్రీ గారి కూతురు, చిన్నారి సహస్ర పుట్టినరోజును ఆదర్శప్రాయంగా జరుపుకుంటూ, కుటుంబ సభ్యుల సహకారంతో సామాజిక సేవకు దోహదపడే విధంగా ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు.నాయనమ్మ-తాతయ్య అయిన చిదురాల సాయిలీల మరియు ప్రభాకర్ గారు,పెద్దమ్మ-పెద్దనాన్న అయిన చిదురాల శృతి మరియు శ్రవణ్ కుమార్ గారు,పిన్ని-బాబాయ్ అయిన మౌనిక మరియు సకేష్ కుమార్ గారు,బాబాయ్ సాయినాథ్ గారు,అన్నయ్య సోహమ్, అక్క సాన్వి, తమ్ముడు శ్రీహాన్ఈ కుటుంబ సభ్యులందరి ఆధ్వర్యంలో చిన్నారి సహస్ర పుట్టినరోజు నాడు నలుగురు నిరుపేదలకు ఆహారాన్ని అందివ్వాలన్న మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు.ఈ సేవా కార్యక్రమాన్ని హోప్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా, పొదిలి పెద్ద మసీదు ప్రాంగణంలోనూ, అలాగే పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న యాచకులకు మంచి, సానుభూతితో కూడిన భోజనాన్ని అందించడం జరిగింది.

## : స్వీయంగా నిలబడే మార్గంలో తొలి అడుగు హోప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తో 'అమ్మ దీవెన ఫౌండేషన్'కు ప్రోత్సాహం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : సంస్థ స్థాపించిన కొత్తలో దాతలు, ఆర్థిక సహాయం, సపోర్ట్ ఇవన్నీ కొంత సమయం పడతాయి. అయితే మంచి ఉద్దేశం, నిబద్ధత ఉంటే మార్గం ఏర్పడుతుంది. ఇదే మాటను నిజం చేసింది 'అమ్మ దీవెన ఫౌండేషన్'.ఇటీవల స్థాపించబడినప్పటికీ, సమాజంలో అనాథలు, వృద్ధులు, నిరుపేదల సేవ కోసం పని చేస్తున్న 'అమ్మ దీవెన ఫౌండేషన్'కు, హోప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నుంచి ఆదరణ లభించింది. ఏప్రిల్ 2025లో, తమ ప్రతిరోజు కార్యక్రమాల సందర్భంలో, హోప్స్ సంస్థ వారు రెండు బస్తాల బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు అందించి ఆదర్శంగా నిలిచారు.ఈ సహాయం ఒకటే కాదు, ఇది ఒక విశ్వాసం "మీరు చేస్తున్న పని మంచిదే. ముందుకు సాగండి" అనే సందేశాన్ని ఇస్తుంది.అమ్మ దీవెన ఫౌండేషన్కు ఇది ఒక ప్రేరణగా మారింది. అతి త్వరలో మరింత ఎక్కువమంది మానవత్వాన్ని చాటుకుంటూ, అండగా నిలబడతారని విశ్వాసం. సమాజంలో మార్పు తేవాలనుకునే ప్రతి చిన్ని ప్రయత్నానికి ఇది ఒక పెద్ద ఆశాకిరణం.

## ఎన్టిపిసి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు....





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 11.శుక్రవారం ఎన్టిపిసి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మూడో డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ , నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్య వృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సానపురి శ్రీనివాస్, రెండో డివిజన్ అధ్యక్షులు నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెగడపల్లి రమేష్ బాబు, కంది చంద్రయ్య, ఎన్టిపిసి ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రేవెల్లి లక్ష్మణ్, రాములు,మెరుగు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి లో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : గీర్వాణి విద్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత మాట్లాడుతూ....మహాత్మ జ్యోతిబాపూలే భారతీయ సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, హిందూ కుల వివక్ష మరియు లింగ అసమానత వంటి సామాజిక అన్యాయాలను వ్యతిరేకించారని సమాజంలో సామాజిక మార్పు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారని బాలికల చదువు కోసం పాఠశాలను స్థాపించిన మొట్టమొదటి వ్యక్తి జ్యోతి బాపులే అని విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి వ్యక్తి ఇతనేనని,సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారని,గాంధీజీ కంటే ముందుగానే జ్యోతిబాపూలే జననీరాజనాలందుకున్నారని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరు నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత సిరి చందన కీర్తి ప్రియ అక్షయ సంజన అనూష వనజ యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పూలమాలవేసి నివాళులర్పించిన నేదునూరి రాజమౌళి



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : భారతదేశంలోని పీడితులు స్త్రీలు శూద్రులు అతిశూద్రులను సంఘటితం చేసి వారి బానిసత్వ నిర్మూలనకై పోరాటాలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు శుక్రవారం రోజున కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి లోని మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలవేసి అనంతరం నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో స్త్రీలందరికీ సంపూర్ణమైన మానవ హక్కులు అందాలని వారికి విద్యను అందించడానికి తన సహచరురాలు సావిత్రిబాయి కి విద్య నేర్పించి బాల బాలికలకు విద్య నేర్పించడానికి తన ఇంటినే పాఠశాలగా ఏర్పాటు చేసిన గొప్ప విద్యావేత్త అని తెలిపారు 1098వ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమములో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి రైతు రమేష్, నవ చేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, ఎర్ర కుమారస్వామి, వెంకటేష్, రఘుపతి, శ్రీహరి,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## : లింగ తటస్థ చట్టం పై అవగాహన సదస్సు



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ఫోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జై అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎస్. శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు.ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చైల్డ్ సేఫ్టీ ప్రోగ్రాంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లితండ్రులను తమ పిల్లలకు మంచి చెడులపై మొదట నుండి స్నేహ వాతావరణం లో తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టంపై అవగాహన కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరికి ధైర్యంగా ముందుకు వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీంతో పోక్సో చట్టంపై పూర్తి అవగాహన ఉన్ననాడు నేరం చేసేందుకు ప్రతి ఒక్కరూ భయపడతారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడంతోపాటు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్లో ఇప్పటివరకు నాలుగు అవగాహన సదస్సులు నిర్వహించమన్నారు. ఇందులో ఏలేశ్వరంలో జరిగిన అవగాహన సదస్సులు వైద్య సిబ్బందితోపాటు వైద్యులు కూడా తమ అభిప్రాయాలు వెల్లడించడంతో ఈ అవగాహన సదస్సు లక్ష్యాన్ని మరింత చేరువైనట్లు అయిందన్నారు. ఈ సదస్సులో ఆరోగ్య పరిరక్షకుడు టి వీరన్న, ఆరోగ్య సందర్శకురాలు కె దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు బి రాజేంద్రప్రసాద్, ఈ జగదీష్, పి నాని బాబు, ఎన్ రాజేంద్రప్రసాద్, డి రాజు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ట్రస్ట్ సభ్యులు కే వెంకటప్రసాద్, ఏం లక్ష్మీదేవి, ఎం సౌందర్య తదితరులు ఉన్నారు.



# పెద్దపల్లి కలెక్టరేట్లో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళి అర్పించిన బొంకూరి మధు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 11. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పెద్దపెల్లి కలెక్టరేట్లో 11-ఏప్రిల్-2025 పూలే చిత్రపటానికి మాల వేసి సమావేశంలో బొంకూరి మధు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్



శ్రీ కోయ శ్రీహర్ష, కలెక్టర్ దాసరి వేణు , బిసి సంక్షేమ శాఖ అధికారులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య , పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ సంకనపల్లి లక్ష్మణ్ , గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, గోపగాని సారయ్య గౌడ్ , బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కట్కూరు సందీప్ , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ జనగామ రాజనర్సు, కమాన్పూర్ మండల శాఖ అధ్యక్షులు అంబటి కనకయ్య , జిల్లా నాయకులు, దాసరి రామస్వామి పెద్దపల్లి మండల అధ్యక్షులు భూసలి నారాయణ, జిల్లా నాయకులు, భూ పెల్లి ప్రసాద్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ , కలవల సన్నీ , సింగారపు చంద్రమౌళి , తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని రేణుక ఎల్లమ్మ ఆలయం సందర్శించిన ఆర్.వి.కృష్ణయ్య....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 11.శుక్రవారం బిసి జాతీయ సంఘం అధ్యక్షులు ఆర్.వి. కృష్ణయ్య పెద్దపల్లి జిల్లా గోదావరిఖని రేణుక ఎల్లమ్మ ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రేణుక ఎల్లమ్మ కమిటీ గౌడ సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో



గౌడ సంఘం పెద్దలు మెరుగు హనుమంత గౌడ్, బాలసాని స్వామి గౌడ్, కోట రవి గౌడ్, మోడెం సురేందర్ గౌడ్, సిరి శెట్టి తిరుపతిగౌడ్, బెండె నాగభూషణగౌడ్,పొన్నం అంజయ్య గౌడ్, మద్ది శ్రీనివాస్ గౌడ్ ,మచిడి మహేందర్ గౌడ్, గున్నల శ్రీదర్ గౌడ్, వీరన్నపేట జనార్దన్ గౌడ్, కదిరే సత్తయ్య గౌడ్, భూసారపు సంతోష్ గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే కి నివాళులర్పించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఏప్రిల్ 11 ( జనం రిపోర్టర్ ) : : సంఘసంస్కర్త, కుల వివక్ష పై పోరాడిన యోధుడు, వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా నాయకులు అనుబంద విభాగాల అధ్యక్షులు కలసి పూలమాలు వేసిన ఎన్టీఆర్ జిల్లా శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ , నియోజకవర్గ సమన్వయకర్తలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఐలయ్య చూపు.. ఇద్దరికీ కంటి వెలుగులు..! మరణించినా.. ఆయన చూపు సజీవం



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్:11. గోదావరిఖనికి చెందిన సామాజిక సేవకుడు, పెద్దపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ(సీ డబ్ల్యూ సీ) సభ్యులు, రాష్ట్ర చేయూత ఫౌండేషన్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ వ్యవస్థాపకుడు, యోగా గురువు నీలం ఐలయ్య(48) శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతిపట్ల విషాదంలో కూడా ఐలయ్య నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి ఆదర్శంగా నిలిచారు.వివరాల్లోకి వెళితే... గోదావరిఖని మార్కండేయ కాలనీ చెందిన ఐలయ్య, జిల్లా సీ డబ్ల్యూ సీ లో సభ్యుడు గా వ్యవహరిస్తున్నారు. ఐలయ్య గత ఇరవై ఏళ్లుగా కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఐలయ్యకు రెండు కిడ్నీలు పాడవడంతో 2005లో ఐలయ్యకు ఆయన తల్లి రాధమ్మ ఒక కిడ్నీ దానం చేసింది. అప్పటినుంచి ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉంటూనే.. సామాజిక కార్యక్రమంల్లో చురుకుగా ఉంటున్న ఐలయ్య, బాలల సంక్షేమం సంరక్షణ కోసం కృషి చేస్తున్నాడు. మరోవైపు అందరికీ ఆరోగ్యాన్ని పంచడానికి యోగా శిక్షణ పొంది, పలువురికి యోగా ఆసనాలు నేర్పిస్తున్నాడు. ఇంకో వైపు ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించున్న వారికి అండగా ఉండేందుకు చేయూత ఫౌండేషన్ స్థాపించాడు. జిల్లాలో అందరికీ సుపరిచితుడైన ఐలయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురైన ఐలయ్యను, హుటాహుటిన గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఐలయ్య అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఐలయ్య నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించవచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు సూచన మేరకు, ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దుఃఖంలో కూడా ఐలయ్య చూపు సజీవంగా ఉంచేందుకు తల్లి తండ్రులు మల్లయ్య, రాధమ్మ, భార్య సుధారాణి తోపాటు కూతురు, కుమారుడు దానం చేయడానికి ముందుకు వచ్చారు. మృతుని నేత్రాలను టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాద్ తరలించారు. బుధవారం సాయంత్రం ఐలయ్య అంత్యక్రియలను వారి స్వగ్రామం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘనపురం గ్రామంలో నిర్వహించారు. ఐలయ్య మృతిపట్ల సదాశయం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీస్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా సీ ఎల్ సీ జిల్లా చైర్మెన్ శ్రీధర్, బీజేపీ నాయకుడు పిడుగు కృష్ణ, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, అడ్వకేట్ సత్యం, పీజీ కాలేజీ వాకర్స్ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచిన నేత్రదాత కుటుంబాన్ని అభినందించారు.

# అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు : ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 11 : ( జనం రిపోర్టర్ ) : సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొనియాడారు. శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాకానీ నగర్ కార్యాలయంలో తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు మహనీయుడు పూలే కృషిచేశారని తెలిపారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని చెప్పారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

## ఐ.ఎన్.టి.ఎస్ బలో నందిగామ శ్రీ చైత్యన విద్యార్థుల ప్రతిభ హర్షనీయం

: ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 11 ( జనం రిపోర్టర్ ) : : ఐ. ఎన్ టి ఎస్.బి (ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్ బలంపియాడ్) లెవల్- 2 పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు గ్రాండ్ బహ్మ మతులు గెలిచిన సందర్భంగా శ్రీ చైతన్య యాజమాన్యంతో కలిసి నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వారికి వచ్చిన బహుమతులను తంగిరాల సౌమ్య వారికి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతో మన ప్రమాణాలు విలువలు పెరగాలని జీవితంలో శ్రమతో కూడిన ఎన్నో ఊహించని శిఖరాలను అందుకోవాలని అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులకు మరియు శ్రీ చైతన్య యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత పట్టణంలోని పాత బస్టాండులో శుక్రవారం (కెవిపిఎస్) పుల్ల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఈ శ్యాంసుందర్ పూలమాల వేసి ఇన్ని వాళ్లు నడిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ మాట్లాడుతూ 11ఏప్రిల్ 1827లో మహారాష్ట్రలోని సతర లో జన్మించిన పూలే తండ్రి గోవిందా రావు తల్లి చీమ్న బాయ్ తండ్రి పూల వ్యాపారం చేసుకుని బతికేవారు. అందుకే పూలే అనే పేరు వచ్చిందని దేశంలో బాలికల కొరకు మొట్టమొదటి పాఠశాలలు ఏర్పాటు చేసిన చరిత్ర జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లకే చెందిందని కొనియాడారు. అంబేద్కర్ కూడా జ్యోతిరావు పూలేను అనుసరించి అయన ఆదర్శాలను తీసుకొని భారత రాజ్యాంగం రచించే స్థాయికి ఎదిగారని అన్నారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటాలను నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన %దీజ% లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంట్లో పెట్టి ఆమోదించే బాధ్యతను బిజెపి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల బిజెపికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ బిల్లును అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజ్ఞానం, షేక్ పాషా,లింగన్న, శ్రీను,సూరి, మక్బుల్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను విజయవంతం చేయండి, విద్యార్థుల చేతుల మీదుగా మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ,




ఆత్మకూర్/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు కే రాఘవ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున డిగ్రీ కాలేజీలో ఎస్ఎఫ్ఐ రాష్ట్రమహాసభల వాల్ పోస్టర్స్ విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె రాఘవ వినయ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25 ,26, 27 ,తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న కూడా విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు పెండింగ్లో ఉన్న దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారన్నారు రాష్ట్రానికి ఇప్పటి వరకు విద్యశాఖ మంత్రి లేరన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణలను ఎజెండాలను ఎంచుకొని భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు ఈ మహాసభలకు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వినయ్ చందు, రమేష్, భాస్కర్, డిగ్రీ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# : కేటీఆర్ మైండ్ గేమ్




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 11 : ( జనం రిపోర్టర్ ) : కంచ గచ్చిబౌలి భూముల అమ్మకం ముసుగులో వేల కోట్ల రూపాయల భారీ కుంభకోణం దాగుందంటూ సంచలన కామెంట్స్ చేశారు. అవి 400 ఎకరాలు కాదు.. వేల ఎకరాల వ్యవహారం ఉందన్నారు. ఆ కుంభకోణంలో ఓ బీజేపీ ఎంపీ హస్తం కూడా ఉందనేది కేటీఆర్ ఆరోపణ. 48 గంటల్లో ఆ యవ్వారమంతా బయటపెడతానంటూ కేటీఆర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణలో కాక రేపుతున్నాయి. కేటీఆర్ ఏం బయటపెడతారనేది కాసేపు పక్కన పెడితే.. ఇక్కడో చిన్న లాజిక్ పాయింట్ మాట్లాడుకోవాల్సిన అవసరమైతే ఉంది. కంచ గచ్చిబౌలి భూములను ఇంకా అమ్మకానికే పెట్టలేదు. ఆ 400 ఎకరాలను ఇంకా ఎవరికీ కేటాయించలేదు. వేలం కూడా వేయలేదు. అసలు అమ్మకాలే జరగనప్పుడు.. ఇంకా ఎవరికీ భూములే కేటాయించనప్పుడు.. కంపెనీలే రానప్పుడు.. వేల కోట్ల కుంభకోణం ఎలా జరుగుతుంది? ఇంత చిన్న లాజిక్ను కేటీఆర్ ఎలా మిస్ అవుతున్నారు?ప్రస్తుతానికి ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములను కి మాత్రమే కేటాయించింది తెలంగాణ సర్కారు. ఆ ల్యాండ్స్ అభివృద్ధి చేసి.. ఐటీ కంపెనీలు, అంతర్జాతీయ సంస్థలకు కేటాయించాలనేది ప్రభుత్వ ఆలోచన. ఆ ప్రక్రియలో తొలి అడుగు మాత్రమే పడింది. భూములు టీజీఐఐసీ చేతికి వచ్చాయి అంతే. ఇంకా లేఅవుట్లు కూడా చేయలేదు. టెండర్లు గట్రా పిలవలేదు. కేవలం అక్కడ పెరిగిన చెట్లను తొలగించే పని మాత్రమే మొదలుపెట్టారు. అంతలోనే అవి వర్శిటీ భూములంటూ, నెమళ్లు, జింకలు, పర్యావరణం అంటూ నానా రచ్చ జరిగింది. ఏఐ జనరేటెడ్ వీడియోలు, ఫోటోలతో ఫేక్ ప్రచారంతో అసలు నిజం ఏంటో తెలిసేలోగా.. అబద్ధ ప్రచారం దేశాన్ని చుట్టేసింది. సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. తెలంగాణ ప్రభుత్వం ఆ ఏఐ వీడియోలు, ఫోటోలపై ఉక్కుపాదం మోపుతుండటంతో ఆ ఫేక్ పోస్టులను డిలీట్ చేస్తున్నారంతా. ఆ కోవలో కేంద్రమంత్రి కిషన్రెడ్డి కూడా ఉండటం ఆసక్తికరం.బీఆర్ఎస్ సోషల్ మీడియాను బోనులో నిలబెట్టే ప్రయత్నం కూడా జరుగుతోంది. గులాబీ సోషల్ వింగ్ హెడ్స్ కొణతం దిలీప్, క్రిషాంక్లను పోలీసులు విచారిస్తున్నారు. ఈ ఫేక్ ప్రచారం వెనుక ఉన్న కేటుగాళ్లు త్వరలోనే బయటకు వస్తారు. ఇలా వ్యవహారం బీఆర్ఎస్, బీజేపీ బడా నేతల మెడకు చుట్టుకుంటుండటంతో.. కావాలనే డైవర్షన్ పాలిటిక్స్లో భాగంగా కేటీఆర్ అలా మైండ్ గేమ్ ఆడుతున్నారా? అనే అనుమానమూ వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడే కేటీఆర్ చాలా జాగ్రత్తగా స్కెచ్ వేశారని అంటున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వెనుక ఓ బీజేపీ ఎంపీ హ్యాండ్ కూడా ఉందని అనడం వ్యూహాత్మకమే కావొచ్చు. కాంగ్రెస్, బీజేపీలు ఉప్పు-నిప్పు. కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా ఆ రెండు పార్టీలకు అస్సలు పడదు. కేంద్రమంత్రి కిషన్రెడ్డిని సీఎం రేవంత్రెడ్డి తరుచూ విమర్శలతో కుళ్లబొడుస్తుంటారు. అటువైపు నుంచీ మాటల దాడి తీవ్రంగానే ఉంది. కానీ, కేటీఆర్ మాత్రం ఆ రెండు పార్టీలు తెరవెనుక కలిసి పని చేస్తున్నాయని పదే పదే అంటున్నారు. అబద్దాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారని అంటున్నారు. అందులో భాగంగానే.. కంచ గచ్చిబౌలి భూముల తతంగం వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారంటూ అక్రమ సంబంధం అంటగట్టేస్తున్నారని అనుమానిస్తున్నారు. విద్యార్థులను రెచ్చగొట్టిందే బీజేపీ అని విమర్శలు ఉన్నాయి. ఆ పార్టీ స్టూడెంట్స్ వింగ్ ఏబీవీపీ ఆధ్వర్యంలోనే విద్యార్థులు రోజుల తరబడి ఆందోళనలు చేశారు. మరి, కేటీఆర్ మాత్రం ఆ భూముల వెనుక స్కాం ఉందని.. అందులో బీజేపీ ఎంపీ రోల్ కూడా ఉందని ఆరోపిస్తున్నారు. ఇదంతా జనాలను కన్ఫ్యూజ్ చేసి.. ఆ కన్ఫ్యూజన్లో తాము కొంతకాలం పాటు రాజకీయ చలిమంట కాచుకోవాలనే మైండ్ గేమ్ మినహా మరొకటి కాకపోవచ్చని విశ్లేషిస్తున్నారు.

# ఎట్టకేలకు పట్టుబడ్డ దొంగలు



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలో గత ఐదు, ఆరు నెలల నుంచి దొంగతనాలు చేస్తూ పోలీసులకు మిస్టరీగా మారిన దొంగలు శుక్రవారం ఉదయం 10 గంటలకు వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు దొంగలు ఏపీ 02.సీడి. 0871 ద్విచక్ర వాహనంపై దొంగలించిన సొమ్మును అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి వెళ్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. దొంగలను ఛేదించడంలో మండల ఎస్సై సాగర్ ఎంతో పక్కా ప్రణాళికను వ్యూహం రచించి తన సిబ్బంది సహకారంతో ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. అనంతరం దొంగతనాలకు సంబంధించి నియోజకవర్గ సీఐ, ఎస్సై నేతృత్వంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సిఐ కౌలుట్లయ్య మీడియాతో మాట్లాడుతూ నార్పల మండలంలో ఇటీవల రెండు చోట్ల జరిగిన దొంగతనాలలో ముగ్గురు దొంగలు, మట్లగొంది శ్రీకాంత్, మట్లగొంది ప్రవీణ్, అబ్బ దాసరి ధనరాజు దొంగలు పట్టుబడ్డారని తెలిపారు. వీరు చెడు వ్యసనాలకు బానిసలై వారి వ్యసనాలకు డబ్బులు అవసరమని భావించి దొంగతనాలకు అలవాటు పడ్డారని, వీరి నుంచి ఐదు జతల బంగారు కమ్మలు, రెండు బంగారు తాళిబొట్టు బిల్లలు, ఒక లక్ష్మికాసు బంగారు బిళ్ళ, మూడు జతల వెండి గొలుసులు, ఒక ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



మండలంలో ఉన్న ప్రతి దుకాణంలోనూ, ఇళ్లలోను సీసీ కెమెరాలను ఉండేలా చూసుకోవాలని మండల ప్రజలకు సూచిస్తూ, సీసీ కెమెరాలు ఉండడం వల్లనే ఈ దొంగలను పట్టుకోవడం సులభతరం అయిందని తెలిపారు. వేసవికాలంలో మిద్దెల పైన నిద్రించేటువంటి వారు జాగ్రత్తగా వెళ్ళకు తాళాలు వేసి, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మీడియా ద్వారా సూచించారు.దొంగలను పట్టుకొనడంలో చాతుర్యతను ప్రదర్శించినటువంటి ఎస్సై సాగర్ మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారని సీఐ కౌలుట్లయ్య మీడియా ద్వారా తెలిపారు. ఈ మీడియా సమావేశంలో శింగనమల సిఐ కౌలుట్లయ్య, నార్పల ఎస్ఐ సాగర్, పోలీసులు అనిల్, హరి, రాఘవేంద్ర, రే రాజు, చలపతి, డ్రైవర్ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## నార్పల మండలం చేరుకున్న సామాజిక చైతన్య యాత్రలి ఐద్వా, కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పర్యటన



నార్పల ( జనం రిపోర్టర్ ) : దళిత గిరిజన సామాజిక తరగతుల కనీస సౌకర్యాల సాధన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఐద్వా కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా జీపు యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, మాట్లాడుతూ! స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన సమాజంలో అత్యధిక మంది పేదల బ్రతుకులు మారడం లేదని అధికారంలోకి వచ్చిన నేతలంతా సామాజిక న్యాయం గురించి మాట్లాడడమే కానీ దాన్ని అమలు చేసే వారే లేరన్నారు. ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతుల్లో అత్యధిక మందికి ఈనాటికీ సొంత ఇల్లు కూడా లేని పరిస్థితులు ఉన్నాయని అర్ధ ఎకరా పొలం కూడా లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయన్నారు. పాలకుల ఆర్భాటాలతో ఇస్తున్న స్వచ్ఛభారత్, స్వచ్ఛ్ ఆంధ్ర నినాదాలు కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితం అయ్యాయని ఇప్పటికీ త్రాగడానికి మంచినీరు, రోడ్లు, మురికి కాలువలు, మరుగుదొడ్లు, వీధిలైట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, స్మశాన స్థలాలు వంటి కనీస సదుపాయాలు లేని పరిస్థితులు దళితవాడలో ఉందన్నారు. ఓవైపు మహిళలు, చిన్నారులు లైంగిక దాడులకు అత్యాచారాలకు వేధింపులకు బలవుతున్న చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలే నిద్రవస్తలో ఉన్నాయన్నారు. విద్యార్థుల సంక్షేమ హాస్టళ్లకు మోక్షం కలగలేక అధ్వాన్న స్థితిలో ఉన్నాయన్నారు. మహాత్మ పూలే, అంబేద్కర్ గారు కలలు కన్న సామాజిక న్యాయం అందడం లేదన్నారు. ఇలాంటి అనేక సమస్యలతో దళిత గిరిజన సామాజిక తరగతులు వారు అవస్థలు పడుతున్నారు. వారి వద్దకు వెళ్లి ఇంకా వారు అనుభవిస్తున్న బాధలను తెలుసుకొని ప్రభుత్వ చెవికెక్కించడానికి ఈ యాత్ర ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు శ్యామల, చంద్రిక, రామాంజునమ్మ, అశ్విని, కె యు పీ ఎస్ జిల్లా నాయకులు జీవరత్నం, రాజా, ఆక్కులప్ప నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, తరిమెల గిరి, భీమేష్, సాయి, విజయ్, చౌదరి, నాగభూషణ్, పేదయ భాస్కర్ రెడ్డి, పెద్దయ్య, ఆదినారాయణ,ప్రజాసంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే కు భారతరత్న ప్రకటించాలి మేధ శ్రీనివాసరావు



జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:- మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం నాడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ కార్యాలయము (మేధ కాలేజీ ప్రాంగణము) నందు జరుపుకొనబడినవి. అతిథులు అంజుమన్ కమిటీ బాపట్ల అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ స్థానిక విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ లు జ్యోతిబాపూలే పటానికి పూల మాలలు అలంకరించి తదుపరి కేకు కోయడం జరిగింది రహీం జానీ మాట్లాడుతూ జ్యోతి బా పూలే ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని ఈ సందర్భంగా చల్లని నీటిని ఉచితంగా పంపిణీ చేసే చలి వేంద్రం నిర్వహిస్తూ ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు ప్రిన్సిపాల్ శ్యామ్ లివింగ్ స్టన్ తన సందేశంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్నన పొందు తున్నదని అభినందించారు ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వము భారతదేశంలో బీసీ బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు చదువు ఆమడ దూరంలో ఉన్న పరిస్థితులలో పూలే దంపతులు ఎన్నో అవమానాలు ఎదుర్కొని బలహీన వర్గాలను విద్యావంతులుగా చేయుటలో సఫలీకృతులయ్యారు తదుపరి ప్రపంచ మేధావి అంబేద్కర్ వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక చర్యలు అతి ముఖ్యమైన ఓటు హక్కు సాధించిపెట్టారు కానీ చరిత్రలో పూలే దంపతుల సేవా కార్యక్రమాలు వారి అకుంఠిత దీక్ష తది తరు వివరాలు గురించి చాలా తక్కువగా లభించుట గమనించవలసిన విషయం ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేయటం జరుగుతుంది అని తెలియజేశారు. వేడుకలు అనంతరము సుమారు 500 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజు మన్ కమిటీ ఉపాధ్యక్షులు బాజీ వలి కార్యదర్శి అబ్దుల్ కరీం వేము విల్సన్ సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు కాండ్రు శరత్ కుమార్ లంబు సాంబయ్య యాదవ్ బోయిన సూరిబాబు యాదవ్ బసవయ్య ఎల్ఐసి ప్రసాద్ రావు గండికోట వెంకట్రావు ఎం మరియ బాబు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి




ప్రత్తిపాడు, ఏప్రిల్ 11, జనం రిపోర్టర్,ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (ఐలాజ్) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సభను ప్రత్తిపాడు లో నిర్వహించడం జరిగింది .మహాత్మా జ్యోతిరావు ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బుగత శివ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహిళా విద్యకు పాటుపడ్డారని, దేశంలో సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారని , మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన ప్రజల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బుగత శివ, ట్రెజరర్ శ్రీమతి అవసరాల దేవి, ఐలాజ్ రాష్ట్ర నాయకులు జోగా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలు.. రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తినేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాంఅపెరల్ పార్క్ లో మరో పరిశ్రమ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులురాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 11 : ( జనం రిపోర్టర్ ) : నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ టెక్స్ పోర్ట్, యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు.మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు.చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని అన్నారు.పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.బీసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్న లకే ప్రభుత్వం అందించిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని, మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ ప్రాంతంలో కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతంగ పోరాటాలకు సిద్ధం కండి తెలంగాణ రైతు సంఘం ఏ ఐ కె ఎస్ పిలుపు



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతులు రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి బి వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లి గ్రామంలో ఏఐకేఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కోశాధికారి బి. వెంకటేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జండా ఆవిష్కరణలు అందులో భాగంగానే వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని పామి రెడ్డి పల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేశారు.అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న లక్నోలో ఏర్పడింది. అప్పటికే వివిధ రాష్ట్రాలలో పని చేస్తున్న రైతు సంఘాల నాయకులందరూ దానికి హాజరయ్యారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్ట్ పార్టీలకు చెందిన రైతు నాయకులు అందరూ హాజరయ్యారు. ఆ సమావేశంలో మూడు కర్తవ్యాలు రూపొందించారు. 1. భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం, 2. జమిందారీ విధానం రద్దు కోసం పోరాటం, 3. ఆర్థిక, సాంఘిక దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాటం. స్వామి సహజానంద సరస్వతి అధ్యక్షుడిగా, ఎన్.జి.రంగా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఎ.ఐ.కె.ఎస్ పతాకంగా ఎర్రజెండాను ఎంపిక చేసుకున్నారు.ఎ.ఐ.కె.ఎస్ పిలుపుతో దేశం నలుమూలలా రైతాంగం పెద్ద ఎత్తున స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నది. అప్పటివరకు పట్టణాలకు, విద్యావంతులకు పరిమితమైన స్వాతంత్ర్య ఉద్యమం గ్రామీణ ప్రాంతాలలో విస్తరించి సకల ప్రజా ఉద్యమంగా మారింది. మరోవైపు జమీందారుల, వారి తాబేదారుల నిరంకుశాలకు, ఆర్థిక, సాంఘిక దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమయ్యాయి. కేరళలో పున్నప్ర-వాయలార్, బెంగాల్‌లో తెబాగా, మహారాష్ట్రలో వర్లి ఆదివాసి, అస్సాంలో సుర్మావాలీ, త్రిపురలో ఆదివాసి పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలను అణచడానికి సాయుధ బలగాలను ప్రయోగించగా రైతాంగం చెదరకుండా, బెదరకుండా ప్రాణ త్యాగాలతో పోరాడి హక్కులను సాధించుకున్నారు.ఈ క్రమంలో రాష్ట్ర వ్యాపితంగా జమిందారుల దౌర్జన్యాలకు, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు విజృంభించాయి. మునగాల, చల్లపల్లి, మందస పోరాటాలలో ఎందరో రైతులు, మహిళల ప్రాణ బలిదానం జరిగింది. అంతిమంగా వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగింది. ఈ పోరాటాల ఫలితం స్వాతంత్ర్యం అనంతరం జమిందారీ విధానం రద్దుకు దారితీసింది. ఈనాముల రద్దు చట్టం, కౌలుదారీ చట్టాలు, భూసంస్కరణల చట్టాలు వచ్చాయి.స్వాతంత్ర్యానంతరం అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం, పంటల మద్దతు ధరల చట్టం కోసం, ఆహార భద్రత చట్టం కోసం పోరాటాలు సాగాయి. రైతుల వద్ద పంటలు సేకరించే మార్కెట్ల చట్టాలు వచ్చాయి. పంజాబ్‌లో భాక్రానంగల్ ప్రాజెక్టు కోసం, ఆంధ్రాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం, రాయలసీమ కరువు సమస్యల పైన పలు పోరాటాలు సాగాయి. బంజరు భూముల ఉద్యమాలు జరిగాయి. ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు సాగాయి. ఈ కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు వారి వారి స్వతంత్ర సంఘాలు స్థాపించుకున్నాయి. ఎ.ఐ.కె.ఎస్ తన ప్రస్థానాన్ని ముందుకు కొనసాగించిందిమూడు వ్యవసాయ చట్టాలకు నిరసనగా 2020 నవంబరు 26న 'చలో ఢిల్లీ'కి పిలుపు ఇవ్వగా రైతాంగం పెద్ద ఎత్తున కదిలింది. ఎ.ఐ.కె.ఎస్ చొరవతో మొత్తం 540 సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎమ్)గా ఏర్పడ్డాయి.పదమూడు మాసాల అనంతరం గత్యంతరం లేని స్థితిలో బి.జె.పి ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంది. ఢిల్లీ పరిసరాలలో జరిగే ఉద్యమాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు అన్ని జిల్లాలకు విస్తరించడంలోను ఉద్యమానికి కార్మికవర్గం ఇతర ప్రజాతంత్ర ఉద్యమాల మద్దతు కూడగట్టడంలో ఎ.ఐ.కె.ఎస్ ప్రధాన పాత్ర వహించింది.ఉద్యమ విరమణ సందర్భంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. ఆ హామీని అమలుపరచకుండా రైతాంగాన్ని మోసగించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలన్నిటిలో అదాని, అంబానీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. నేడు ఆ హామీకి భిన్నంగా మరలా మూడు చట్టాలను రూపొందించింది. తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 11 ఎకరాలు నష్టపోవడం జరిగింది ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకొని ప్రత్యామ్నాయం చేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు మోహన్ అంజిరెడ్డి శంకర్ మొగిలి అన్న బాలకృష్ణ విష్ణు మాసన్న చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 14 కోట్ల 10 లక్షల రూపాయల వ్యయంతో పేరలి,కప్పలవారిపాలెం గ్రామస్తుల 27 ఏళ్ల కల నల్లమడ డ్రైన్ పై ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : పేరలి,కప్పలవారిపాలెం గ్రామస్తుల 27 ఏళ్ల కల నెరవేరబోతుందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు అన్నారు.కర్లపాలెం మండలం పేరలి కప్పలవారిపాలెం నల్లమడ డ్రైన్ పై ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం నిధులు రూ.14 కోట్ల 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేసి, శిలాఫలకం ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కు గ్రామస్తులు అడుగు అడుగున పూలతో ఘన స్వాగతం పలికారు.మహిళలు హారతులు పట్టారు.యువత టపాసులు కాల్చుతూ మంగళ వాయిద్యాలతో శిలాఫలకం వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన రెడ్డి, కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు, పేరలి కప్పల వారి పాలెం సమ్మెటవారిపాలెం పిన్ని బోయినవారిపాలెం గ్రామ పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 11.మహాత్మ జ్యోతిరావు పూలే 199వ. జయంతోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం నగల పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని రాజేష్ టాకీస్ సమీపాన గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయముతో పనిచేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, తిప్పారం శ్రీనివాస్, శ్రీ కోదండ రామాలయం ఛైర్మన్ గట్ల రమేష్, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర జాతీయ నాయకులు, మైస రాజేష్ కొంకటి లక్ష్మణ్, కాంపల్లి సతీష్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి వై, యాకయ్య, లు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... బీసీలు సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్న కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంపూర్ణ మద్దతును సహకారాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం చేపట్టిన పథకాలు తూచా తప్పకుండా అమలు చేయడం కోసం కృషి చేస్తుందన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ ,రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, నాయకులు బూడిద మహేందర్, శనిగరపు రామస్వామి, ఎక్కిరాల రమేష్, ఈర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

